క్లుప్తంగా

దళారుల నుంచి రైతులను కాపాడాలి



సిరికొండ: రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి దళారుల నుంచి రైతులను కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో ఆదివారం ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 22 నుంచి 28వరకు మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించి తహసీల్దార్‌లకు వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. 30న జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బాకారం గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్, పోతరెడ్డి, ఊశన్న, నర్సయ్య, రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ రూరల్: నగరంలో ఆదివారం హిందూవాహిని ఇందూరు నగరశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంయోజక్‌గా సనాతన శ్రీకాంత్, సహ సంయోజక్‌గా గజానంద్ , సౌమ్య, విద్యాసాగర్, అభినవ్, అయామ్, ప్రముఖులుగా శ్వేత, రణధీర్, విశ్వక్, పద్మ, శైలేష్, సుధాకర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సహసంయోజక్ లీల సురేష్, ప్రశిక్షణ ప్రముఖ్ బండి శ్రావణ్ పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి



నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 15వేలు రైతు భరోసా వెంటనే అమలుచేసి, ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అంతకుముందు సీపీఎం నగర 7వ మహాసభ నిర్వహించారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శిల్ప లింగం, అనసూయ, సుజాత నరసయ్య, రాములు, నరేష్, అనిత ,దీపిక రజియా, రేఖ , పద్మ ,సునీత జ్యోతి, భూమన్న, ఉద్ధవ్, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలకు వెంటనే నెరవేర్చాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాల్లో కార్పొరేట్ కంపెనీలకు పెద్దపీట వేస్తూ.. పంట భూములను పారిశ్రామికవేత్తలకు అప్పజెప్పే విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని మండిపడ్డారు. నాయకులు వేల్పూర్ భూమయ్య, సాయి రెడ్డి, ఎర్రయ్య. చిన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాన్‌డ్యూయి జయంతి



నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం డీటీయు (ధర్మ టీచర్స్ యూనియన్) ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత విద్యావేత్త జాన్‌డ్యూయి జయంతి నిర్వహించారు. డీటీయూ జిల్లా నాయకులు గద్దల రమేశ్ మాట్లాడుతూ.. జాన్‌డ్యూయి విద్యావిధానంలో ఉన్నత మార్పులు తీసుకవచ్చినట్లు తెలిపారు. అనంతరం జయంతి కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు సుదర్శన్,సాయినాథ్, సుధాకర్, రాజు, మోహన్, భాగేంద్ర, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోపాల్: మండలంలో ఆదివారం ఎస్సై యాదగిరి గౌడ్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా హెల్మెట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిస్తున్న 20 మందిపై కేసులు నమోదు చేసి, వారికి రూ.2500 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతు భరోసా వెంటనే అందించాలి

- బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్
- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్/డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్నదాతలకు రైతు భరోసా అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలానికి సంబంధించి రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొనడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ.. పంటలు కోతకు వచ్చినా పంటకు రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. రైతుబంధును తుంగలో తొక్కి సగం మందికి మాత్రమే రైతు రుణమాఫీ చేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాశ్, సుదాం రవిచందర్, దండు శేఖర్, ఎనగందుల మురళి, జగత్‌రెడ్డి, పరమేష్, నీలగిరి రాజు, మల్కాయి మహేందర్, గాండ్ల లింగం, చింతకాయల రాజు, విఠల్, మధుకర్‌రెడ్డి, గంగమణి, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, నీరడి పద్మారావు, ఒడ్డెం నర్సయ్య, రాథోడ్ సూదం, చింత మహేష్, హన్మంత్ రెడ్డి, దీకొండ శ్రీనివాస్, నట్ట బోజన్న, మొచ్చ శ్రీనివాస్, మధుకర్, అక్బర్ ఖాన్, నడిపన్న, తిరుపతి, సంజీవ్, అంజయ్య, కిరణ్, సంజయ్, సరిత, పద్కల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి







ధర్పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు.. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి: రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. పేదలు, హాస్టల్‌లోని విద్యార్థులకు సన్నబియ్యం అందించాలనే సదుద్దేశంతో సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం స్థానిక సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుంచి రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. త్వరలోనే డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేస్తామన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నల్లచట్టాలు తీసుకువచ్చి రైతులను మోసం చేసిందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, బాకారం రవి, ఆర్మూర్ బాలరాజ్, సాయరెడ్డి, సొసైటీ చైర్మన్లు నాగుల శ్రీనివాస్, నర్సారెడ్డి, మాజీ ఎంపీపీలు అప్పాల రాజన్న, అనంత్‌రెడ్డి, గోర్త రాజేందర్, తహసీల్దార్ కిరణ్మయి, సీఈవోలు దయాసాగర్, సాగర్, నాయకులు నిట్ శేఖర్,బైరి లక్ష్మణ్, స్వామి, మద్దుల రమేష్, భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, గంగాధర్, నర్సయ్య, సంపత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, బాలరాజ్‌నాయక్, మల్లేష్, నర్సారెడ్డి, మహిపాల్, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, సురేందర్, దశరథ్‌రెడ్డి, సదానంద్‌రెడ్డి, చిన్నారెడ్డి, చెలిమెల నర్సయ్య, సురేందర్‌గౌడ్, మిట్టాపల్లి గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

సిరికొండ: తూంపల్లి పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల్లో గోదాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సొసైటీ పాలకవర్గ సభ్యులు కోరారు. ఎమ్మెల్యేను జిల్లా కేంద్రంలో వారు ఆదివారం కలిసి సన్మానించారు. చైర్మన్ రాములు, డైరెక్టర్లు లక్ష్మణ్, బుచ్చన్న, భీమన్న, మోజీరాం, రూప్‌సింగ్, రమేష్, మహేందర్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం బ్రాహ్మణ్‌పల్లిలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు మాదరి ముత్తెన్న బోయిడి ప్రభాకర్, గోడ గంగాధర్, పోతే సుమన్, మాదరి దావిద్‌లు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు శేఖర్, సొసైటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, మేకల సురేష్, మాదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన నాయకులు





కోదండరాంను సన్మానిస్తున్న బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు.. తెలంగాణ ఉద్యమకారులు

నిజామాబాద్ అర్బన్/నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను ఆదివారం జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు కలిసి, అభినందనలు తెలిపారు. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు కోనేరుసాయిలు, ప్రవీణ్, నుడా చైర్మన్ కేశవేణు ఆయనను కలిసి సన్మానించారు. అలాగే పాతపెన్షన్ అమలు చేయాలి కోరుతూ..పెన్షన్ పోరాట సమితి నాయకులు వినతిపత్రం సమర్పించారు. 317 జీవో బాధితులు సైతం తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీఎంను విమర్శిస్తే సహించం

నిజామాబాద్ సిటీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జీవన్‌రెడ్డి పదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు ఏంచేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై సీఎంపైకాని, కాంగ్రెస్ నాయకులు గురించి కానీ మాట్లాడితే జీవన్‌రెడ్డి నేర చరిత్ర మొత్తం బయటపెడతానన్నారు. స్థాయి మరిచి మాట్లాడితే సహించేదిలేదని హెచ్చరించారు.

గీత కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

రుద్రూర్: కల్లు గీత కార్మికులు తమ వృత్తి రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి అంబటి విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఆయన సంఘం జెండాను ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు వెంకట్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, పండరిగౌడ్, గంగాధర్‌గౌడ్, సాయగౌడ్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

రుద్రూర్: కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. 14 మందికి ఆపరేషన్ అవసరమున్నట్టు వైద్యుడు సతీష్ తెలిపారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



హున్సా గ్రామంలో వర్షానికి తడిసిన ధాన్యం

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్: ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి, ఆదివారం అకాల వర్షం కురిసింది. అకస్మాత్తుగా వచ్చిన వర్షం అన్నదాతలను అతలాకుతలం చేసింది. రోడ్డుపైన, కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్దయింది. తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కంట తడి పెట్టుకున్నారు. పల్లపు ప్రాంతాల్లో టార్పాలిన్ కప్పి ఉంచిన ధాన్యం సైతం కింద నుంచి వరద నీరు రావడంతో తడిసింది. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఆర్మూర్ పట్టణంలో వర్షం కారణంగా చేతికొచ్చిన వరి పంట నెలకొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాలూర, ఖాజాపూర్, హున్సా గ్రామాల్లో వర్షం వల్ల వరి ధాన్యం, సోయా తడిసిపోయాయి.

సంక్షిప్తం

రవి పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి సన్మానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని రవి పబ్లిక్ స్కూల్ యజమాన్యం సరళా మహేందర్‌రెడ్డిని జిల్లా జడ్జి కుంచాల సునీత, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్ సన్మానించారు. బాలసదన్‌లోని 20 మంది విద్యార్థులను తమ పాఠశాలలో ఉచితంగా చదివిస్తున్నందుకు ఈ సన్మానం చేశారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం



సిరికొండ: మండలంలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. వైస్ చైర్మన్ మామిడి రాములు, డైరెక్టర్లు గంగారెడ్డి, ధర్మేష్, మోహన్, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భానుచందర్, రాజేంధర్‌రెడ్డి, నీరజ్, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కొండాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన శ్రీశాంత్ ఎంపికయ్యాడని హెచ్‌ఎం లాల్ సింగ్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు మోజీరాం తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ఆయన ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయనను అభినందించారు.

నగరంలో వైద్యశిబిరం



సుభాష్‌నగర్: నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో అక్షిత ఫౌండేషన్, అపోలో డయాగ్నోస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వాకర్లకు షుగర్, బీపీ, ఇతర వైద్యపరీక్షలు చేశారు. అనంతరం ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సన్నీ కుమార్ రాపాక, దండు థామస్, మహేష్, ప్రమీల, వాకర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) గ్రామానికి చెందిన కొటా నారాయణరెడ్డి మృతిచెందడంతో ఆదివారం నిర్వహించిన అంత్యక్రియాల్లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు ఈగ శ్రీనివాస్‌రెడ్డి, జీనియస్ నారాయణరెడ్డి, ఈగ నర్సారెడ్డి, హన్మండ్లు, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఐఎఫ్‌టీయూ నాయకులు

సిరికొండ: మండలానికి చెందిన ఐఎఫ్‌టీయూ శ్రేణులు ఆదివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న టీయుసీఐలో ఐఎఫ్‌టీయు విలీన సభలో పాల్గొనడానికి వెళ్లినట్లు వారు తెలిపారు. నాయకులు రమేష్, రమ, అరవింద్, మానస, లత, పుష్ప, స్వరూప, అనసూయ, నర్సయ్య, రాములు ఉన్నారు.

బాలలకు జిల్లాస్థాయి కవితారచన పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బాలసాహిత్య వేదిక ప్రతినిధులు

నిజామాబాద్ రూరల్: బాలల దినోత్సవం సందర్భంగా ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో బాలలకు జిల్లా స్థాయి కవితారచన పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు కాసర్ల నరేష్‌రావు తెలిపారు. నగరంలో ఆదివారం ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్‌లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు జిల్లా స్థాయి వచన కవితా రచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 'నేను-నా బాల్యం' అనే అంశం మీద కవితలు రాయాలన్నారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులందరూ పోటీలో పాల్గొనవచ్చన్నారు. తమ కవితలను 9441406252కు వాట్సప్‌లో నవంబర్ 5లోపు పంపాలన్నారు. మహిళా కార్యదర్శి డా.శారద, కోశాధికారి చింతల శ్రీనివాస్‌గుప్త, కార్యదర్శులు కందకుర్తి ఆనంద్, జనగామచంద్రశేఖర్‌శర్మ, రమణాచారి, విట్టం ధనుంజయ పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అభినందించారు. జిల్లాకు చెందిన అన్షుల్, స్పైత్రిక, వర్షిత్, శ్రీనిధి క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 27 వరకు హిమచల్ ప్రదేశ్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి యోగా టోర్నీలో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే వారిని అభినందించి, జిల్లాకు పతకాలు తేవాలన్నారు. యోగ సంఘం అధ్యక్షుడు ఐశ్వర్యకాలే, కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, లింగన్న, రజిత, లోహిదాస్, సాయిశ్రీధర్‌నాయక్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని గణపతి ఆలయాల్లో ఆదివారం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, సిందూరం సమర్పణ, హారతి, గరికపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రాదం అందజేశారు.

ఘనంగా బోనాల పండుగ



సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్, కంఠేశ్వర్‌లో మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగను ఆదివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బోనమెత్తి బోనాల ఊరేగింపును ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మహాలక్ష్మి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని పూజించినట్లు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ,మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు, మున్నూరుకాపు సంఘం సభ్యులు,బీజేపీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ దేవి ఆలయం వార్షికోత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా గౌడ సంఘం సభ్యులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మ వారికి సమర్పించారు. పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, మునిపల్లి సాయారెడ్డి, గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ టౌన్-3 పి వీరేశం , డీ-4 ఏఈ గంగాశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల హనుమాన్ దేవాలయం, శ్రీనగర్ కాలనీ, యెండల టవర్, వినాయక్‌నగర్, తదితర ప్రాంతాల్లో నేడు ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,700	వెండి (కిలో)	96,500
22 క్యారెట్స్	73,537	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	36	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	80	120	గోబిగడ్డ	30	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	90
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

నేడు శంకుస్థాపన

బోధన్: బోధన్ కోర్టు ప్రాంగణంలో జడ్జిల కోసం నిర్మించనున్న నాలుగు నివాస గృహాల (క్వార్టర్స్) పనులకు సోమవారం శంకుస్థాపన నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. వర్చువల్ పద్ధతిలో హైదరాబాద్ నుంచి హైకోర్టు జడ్జిలు సురేందర్, లక్ష్మి నర్సయ్య అలిశెట్టి శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20. 1.20. 4.20 10.30. దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్కికంపౌండ్(తెలుగు)-10.40. జనక అయితే గనక -1.30. లవ్‌రెడ్డి -4.30. జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30 4.35 7.40. 10.40. ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10.10 ది వైల్డ్ రోబోట్ - 1.40. 7.45. 10.15. దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30. విశ్వం (తెలుగు) - 1.00 7.15. జనక అయితే గనక -4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00. లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 ,7.30. వేట్టయన్ (తెలుగు) - 4.00. ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్-4	రివైన్డ్(తెలుగు)-10.25. వీక్షణం(తెలుగు) - 1.20. జిగ్రా(హిందీ) -4.00. వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)